**గౌరవనీయ న్యాయమూర్తి జి.రోహిణి**

**మరియు**

**గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ చల్లా కోదండరామ్**

**రిట్ పిటిషన్ నెం.16379/2013**

**మరియు**

**రిట్ పిటిషన్ నెం.15829/2013**

**ఉమ్మడి ఉత్తర్వు:** (గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ చల్లా కోదండరామ్ ద్వారా వెలువరించబడినది)

రెండవ ప్రతివాది/అప్పీలేట్ డిప్యూటీ కమీషనర్ (సిటి) విశాఖపట్టణము వారు తేదీ.19-03-2013 నాడు జారీ చేసిన ఉత్తర్వు ద్వారా వ్యధ చెంది ప్రస్తుత రిట్ పిటిషనులు దాఖలు చేయబడినవి.

2. రిట్ పిటిషన్ కుబాసటగా దాఖలు చేసిన ప్రమాణ పత్రములో గల అంశముల ప్రకారము, పిటిషనర్ ఒక పోర్చుగల్ కంపెనీ అనియు, ఆ కంపెనీ యొక్క ప్రాజెక్టు కార్యాలయము ముంబాయిలో కలదనియు, మరియు భారతీయ కంపెనీల చట్టము ప్రకారము నమోదు చేయబడిన వ్యాపారి మరియు ఎపి.జి.యస్.టి. చట్టము, 1957 ప్రకారము మరియు సి.ఎస్.టి. చట్టం, 1956 క్రింద నమోదు చేయబడినదనియు, మొదటి ప్రతివాది యొక్క జాబితాలో పన్ను చెల్లింపుదారు.. పిటిషనర్

డ్రిల్లింగ్, టెస్టింగ్ మరియు తీరమునకవతల వదలి వేయబడిన బావుల పనులను చేపట్టు వ్యాపారములో ఉన్నాడు.పిటిషనర్ యొక్క వ్యాపారము చలామణి రూ.56,56,33,774/- గా తేది.20-06-2007 ఉత్తర్వు ద్వారా అంచనా వేసిరి. దాని వలన, రూ.1,39,72,848/- వస్తువులను బదిలీ చేయు హక్కును పొందుట ద్వారా ఆస్తిని వర్క్ కాంట్రాక్టు అమలు చేయు సమయములో బదిలీ చేయుటకు హక్కును పొందెను.పిటిషనర్ రెండవ ప్రతివాది కార్యాలయములో అప్పీళ్ళ దాఖలు చేసెను. రెండవ ప్రతివాది 26-02-2008 నాడు అట్టి అప్పీలును పాక్షికంగా ఆమోదించు ఉత్తర్వులను నోసెగెను. మరియు మొదటి ప్రతివాదికి అట్టి పాక్షిక విషయమును త్రిప్పి పంపెను.అట్టి ఉత్తర్వులోని వివాదాంశం మేమనగా, వ్యాపారములో చలామణిలోనున్న రూ.56,56,33,774/- ద్వారా హక్కు బదిలీ చేసి,వస్తువులను ఉపయోగించుట కొరకు చేసిన మనవిని తోసివేసి, అట్టి చలామణిలోనున్న పైకమును ప్రత్యామ్నాయ కారణముతో సి.ఎస్.టి యాక్టులో సెక్షన్ 5(2) దిగుమతి చేయుట కొరకు జరిగిన విక్రయముపై పన్ను మినహాయింపు నిచ్చిరి.

వ్యాపారములో చలామణిలోనున్న రూ.1,39,72,848/- విషయములో అంచనాను త్రోసిపుచ్చిరి. మరియు అట్టి కేసును మొదటి ప్రతివాదికి క్రింద చూపిన వాటిపై పరిశీలించుటకు త్రిప్పి పంపిరి.

"ఎ) విదేశము నుండి దిగుమతి చేసికొనిన వస్తువులను స్వంత వినియోగము

అప్పీలేట్ చేసినపుడు, అప్పీలుదారుడు అట్టి వస్తువులకు తన చేతి నుండి-

పన్ను కట్టనక్కరలేదు.

బి) వస్తువులు విదేశము నుండి దిగుమతి చేయబడి జి.యస్.పి.సి.కి సరఫరా చేయబడి, దాని మూల్యము చెల్లించబడినప్పుడు దానిని దిగుమతి చేయుటకు కొరకు జరిగిన విక్రయముగా చెప్పబడును.అందువలన శాసనపరమైన అవసరాలు తృప్తి కలిగించితే, పి.ఎస్.టి. చట్టములోని విభాగము 5(2) క్రింద పన్ను చెల్లించనవసరము లేదు.

సి) వస్తువులు విదేశము నుండి గాని, స్వదేశము నుండి గానీ కొనబడి జి.ఎస్.పి.సి.కి సరఫరా చేయబడి అట్టి వస్తువల ధరను చెల్లించినను, అట్టి విదేశములో ప్రథమ కొనగోలు కాబట్టి, అప్పీలుదారుడు తన చేతి నుండి వాటికి పన్ను చెల్లించవలెను.

డి) వస్తువుల సరఫరాతో నిమిత్తము లేకుండా, అప్పీలుదారుడు సేవలు మాత్రమే చేసి, పైకమును ఒడంబడిక ప్రకారము పొందినపుడు, అప్పీలుదారుడు తనచేతి నుండి పన్ను కట్టనక్కరలేదు.

కాబట్టి వివాద భరిత చలామణి యొక్క అంచనాలను త్రోసిపుచ్చుచూ అసెస్సింగ్ అధారిటీ వారికి తిరిగి పంపడమైనది.అట్టి పైకమును అసెస్సింగ్ అధారిటీ వారు పైన తెలిపిన వర్గముల వారిగా నిశ్చయించి ఇచ్చిన సూచనల ప్రకారము పన్ను మినహాయింపును ఇవ్వవలెను.

3. రెండవ ప్రతివాది తేది.26-02-2008 నాడు ఉత్తర్వులు జారీ చేసి, కేసును మొదటి ప్రతివాదికి త్రిప్పి పంపిననూ, దాని తరువాత అప్పీలుదారు ఎటువంటి నోటీసు మొదటి ప్రతివాది నుండి

అందుకోలేదనియూ, దాని తరువాత ఎటువంటి ఉత్తర్వులు జారీ చేయబడలేదు.వాస్తవానికి ఎ.పి.జి.యస్.టి. చట్టములోని విభాగము 24ఎ ప్రకారము తేది.26-02-2008 నాడు రెండవ ప్రతివాది జారీ చేసిన రిమాండ్ ఉత్తర్వుల పర్యవసానముగా మొదటి ప్రతివాది, రెండవ ప్రతివాది యొక్క ఉత్తర్వులు అందుకొనిన తేది నుండి మూడు సంవత్సరములలోపు ఉత్తర్వులు జారీ చేయవచ్చును.

4. తేది.16-10-2008నాడు 3వ ప్రతివాది ఇచ్చిన నోటీసును అప్పీలు దారుడు తీసుకోనెను. దానిలో తేది.26-02-2008నాడు రెండవప్రతివాది జారీ చేసిన ఉత్తర్వును మూడవ ప్రతివాది వ్యాపార చలామణి అగు రూ.56,56,337,44/- విషయములో సరి చూడాలని ప్రతిపాదించెను. అట్టి చలామణి సి.ఎస్.టి. చట్టములోని విభాగము 5(2) క్రింద నిర్వహించినట్లుగా ప్రస్తావించిరి. అట్టి నోటీసులో రూ.1,39,72,848/- చలామణికి సంబంధించి రెండవ ప్రతివాది యొక్క ఉత్తర్వులను సరిచూడాలనే ప్రతిపాదనలేదు. అట్టి విషయము మొదటి ప్రతివాదికి త్రిప్పి పంపుచూ, ప్రారంభములో గల పేరాలను సరిదిద్దమని సూచించెను. మూడవ ప్రతివాది తన ఉత్తర్వు తేది.25-02-2012లో రెండవ ప్రతివాది యొక్క తీర్మానమును 56,56,33,774/- రూపాయల చలామణి విషయము వరకు త్రిప్పి వేసి, 1,39,72,848/- రూపాయలు చలామణి గూర్చి ఎటువంటి ప్రస్తావన చేయలేదు.25.2.2012 నాటి 3 వ ప్రతివాది యొక్క ఉత్తర్వులకు విరుద్ధంగా, సేల్స్ టాక్స్ అప్పీలేట్ ట్రిబ్యునల్ ముందు అప్పీల్ దాఖలు చేయబడుతుంది మరియు అదే తీర్పును తీర్మానించవలసి ఉంది.

5. పిటిషనర్ తేది. 15-03-2012న నోటీసు తీసుకొనెను దానిలో మొదటి ప్రతివాది రూ.1,39,72,848/- చలామణి పైకముపై పన్ను చెల్లించాలని డిమాండ్ చేసెను.మూడవ ప్రతివాది యొక్క 25-02-2012 తేది ఉత్తర్వులకు అనుసరణగా, ఈ పర్యవసాన ఉత్తర్వును జారీ చేసినట్లుగా బోధపడుచున్నదిపిటిషనర్ రెండవ ప్రతివాది కార్యాలయములో దాఖలు చేసిన అప్పీలులో తేది.15-03-2012న జారీ చేసిన ఉత్తర్వులు పూర్తిగా కాల దోషము పట్టినవని, అందువలన తేది. 26-02-2008న రెండవ ప్రతివాది ఇచ్చిన ఒరిజినల్ డిమాండ్ ఆర్డర్ మరియు ఏపి.జి.యస్.టి చట్టము, 1957లోని విభాగము 24 ఎ క్రింద ఇచ్చిన పర్యవసాన ఉత్తర్వులకు కాల వ్యవధి ఫిబ్రవరి, 2011 తోనే తీరిపోయినదని, రెండవ ప్రతివాది తరువాత తేది. 25-02-2012 నాడిచ్చిన ఉత్తర్వులో 1,39,72,848 రూపాయల చలామణి గూర్చిన ప్రస్తావన లేనందున కాల వ్యవధికి దానిని కారణముగా తీసుకోరాదని, 2వ ప్రతివాది యొక్క దృష్టికి తీసుకొని వచ్చెను. అయనను, రెండవ ప్రతివాది అట్టి వాదనకు. త్రోసిపుచ్చెను.

6. మొదటి ప్రతివాది ఒక కౌంటర్ అఫిడవిట్ ను దాఖలు చెసెను. దానిలో అట్టి ఉత్తర్వుకు కాలదోషము పట్టినదనే ఆక్షేపణను పూర్తిగా నిరాకరించలేదు. పిటిషనర్ అప్పీలేట్అధారిటీ ఎదుట హాజరై,అప్పీలు దాఖలు చేయుటకు ప్రత్యామ్నాయ మార్గమును వినియోగించుకోవాలని మొదటి ప్రతివాది తన కౌంటర్ అఫిడవిట్ లో పేర్కొనెను.

7. పిటిషనర్ తరపు న్యాయవాది ఈ కోర్టు యొక్క డివిజన్ బెంచ్ వారి మురుగన్ కోల్డ్ స్టోరేజ్ ప్రైవేట్ లిమిటెడ్, చిత్తూర్ మరియు ఇంకొకరు వర్సెస్ **కమర్షియల్ టాక్స్ ఆఫీసర్, చిత్తూరు మరియు ఇతరులు (ఎపి.హెచ్.సి.) కేసులోని తీర్పుపై ఆధారపడెను.** దానిలో ఎ.పి.జి.ఎస్.టి. యాక్ట్ 1957 లోని సెక్షన్ 24(ఎ) క్రింద విధించబడిన కాలవ్యవధి అప్పిలేట్ లేక రివిజన్ అధారిటీ వారు త్రిప్పి పంపిన తేది నుండి మూడు సంవత్సరముల వరకు ఉండును. ఈ కోర్టు యొక్క డివిజన్ బెంచి వారి చట్టముననుసరించి ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారము మరియు ఈ కేసులోని వాస్తవాలలో వివాదాస్పదఆర్డర్ తేది.19-03-2013న జారీ చేసినది కాల దోషము పట్టినదని ధర్మబద్ధముగా ఒప్పుకొన్నందున అట్టి ఉత్తర్వు రద్దు చేయదగినది.

8. పిటిషనర్ కు చెందిన ఈ డబ్ల్యు.పి.సంఖ్య.15829/2013,ఎ.పి.వ్యాట్ (Vat) చట్టము, 2005 క్రింద 2005-2006 సంవత్సరమునకు చెందిన మదింపుకు సంబంధించినది.ఈ కేసులో ఒరిజినల్ మదింపు ఆర్డర్ తేది.19-06-2007 నాడు జారీ చేయబడినది. మరియు తేది.26-02-2008 నాడు డిప్యూటీ కమిషనరు గారు ఇచ్చిన ఆర్డర్ సి.టి.ఓ. గారికి ఫిబ్రవరి నెల 2008లో చేరినది. జాయింట్ కమీషనర్ అనగా 3వ ప్రతివాది సరిదిద్ధిన ఉత్తర్వును తేదీ.16-10-2008న తయారు చేసి, చివరిగా తేది. 25-02-2012నాడు జారీ చెసెను.మూడవ ప్రతివాది తేది.25-02-2012నజారీ చేసినపునర్విమర్శ ఉత్తర్వులలో వివాదాంశమైన రూ.9,19,98,100/- చలామణి గూర్చిన ప్రస్తావన లేదు. రెండవ ప్రతివాది తన ఉత్తర్వులో తేది.25-02-2008లో

రూ.9,19,98,100/- చలామణిని తిరిగి మదింపు చేయుటకు కేసును త్రిప్పి పంపెను అట్లు కేసును త్రిప్పి పంపిన తర్వాత పర్యవసానముగా ఎలాంటి ఉత్తర్వు జారీ కాలేదు. మొదటి సారిగా అట్టి పర్యవసాన ఆర్డర్ 15-03-2012నాడు జారీ కాబడి, రెండవ ప్రతివాదికి అప్పీలు చేయగా, రెండవ ప్రతివాది అట్టి మనవిని త్రోసి పుచ్చెను. తేది.19-03-2013 నాటి ఉత్తర్వు ద్వారా అట్టి మదింపునకు కాలదోషము పట్టినదని పేర్కొనెను. ఈ కేసులో కూడా వివాదాస్పద ఉత్తర్వు కాల దోషము పట్టినదన్న విషయమును కౌంటర్ అఫిడవిట్ లో కాదని చెప్పలేదు.

9. ఎ.పి.జి.ఎస్.టి. యాక్టు క్రింద మదింపు సంవత్సరము 2004-2005 పరంగా మరియు ఏపి.వ్యాట్ చట్టము, విభాగము 37 క్రింద కాలవ్యవధి మూడు సంవత్సరములని జారీ చేసిన ఉత్తర్వుల తేది.19-03-2013 పరంగానూ, మేము పరిశీలించి నాటి ఉత్తర్వులను ఏపి.వ్యాట్ క్రింద రద్దు పరిచితిమి.

10. దీని ప్రకారముగా, రెండు పిటిషన్లు ఆమోదించబడినవి 3వ ప్రతివాది చలామణిలో గల, రూ.1,39,72,848/- మరియు రూ.9,19,98,100/- కు సంబంధించి తేది.15-03-2012 జారీ చేసిన ఉత్తర్వును స్థిర పరచుచూ తేది. 19-03-2013 నాడు స్వయముగా చేసిన వివాదాంశ ఉత్తర్వు రద్దు చేయబడినవి.ఖర్చులకు సంబంధించి ఎలాంటి ఉత్తర్వు లేదు. ఈ రిట్ పిటిషన్ల లో పెండింగ్ లో ఉన్న ఇతర పిటిషన్లు ఏమైనా ఉంటే అవి కూడా పరిష్కరించబడినవి.

-- - - - - - - - - - - -

శ్రీ జి. రోహిణి, న్యాయమూర్తి

_ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _

చల్లా కోదండరామ్ న్యాయమూర్తి

తేదీ: 08.08.2013.